క్లుప్తంగా

ఆరోగ్యంగా ఉంటేనే లక్ష్యసాధన



క్యాడెట్లతో డ్రిల్ చేయిస్తున్న దృశ్యం

కూడేరు: ఆరోగ్యంగా ఉంటేనే లక్ష్యసాధన సాధ్యమని ఎన్‌సీసీ క్యాంప్ కమాండర్ కల్నల్ వైవీకే చైతన్య రెడ్డి అన్నారు.. మండలంలోని బ్రాహ్మణపల్లి వద్ద ఉన్న ఎన్‌సీసీ నగర్‌లో ఆంధ్రా వన్ సీఏటీసీ-2 శిక్షణ తరగతులు కొనసాగుతున్నాయి. సోమవారం ఎన్‌సీసీ అధికారులు క్యాడెట్లకు వ్యాయామం, మార్చ్ ఫాస్ట్ శిక్షణ ఇచ్చి ఆరోగ్యం పట్ల తీసుకోవాల్సిన జాగ్రతలపై అవగాహన కల్పించారు. క్యాంప్ కమాండర్ మాట్లాడుతూ రోజూ వ్యాయామం చేయడం ద్వారా శరీరం దృఢంగా మారి రోగ నిరోధక శక్తి పెంపొందుతుందన్నారు. కార్యక్రమంలో ఎన్‌సీసీ అధికారులు రుద్ర తాపా, పవన్, దేవేంద్ర, ఎస్ ఎస్ రెడ్డి, వెంకటేశ్వర్లు, నంద్యాల, కర్నూల్, అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాలకు చెందిన 508 మంది క్యాడెట్లు పాల్గొన్నారు.

పౌష్టికాహారం తప్పనసరి



గర్భిణులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

బొమ్మనహాళ్: గర్భిణులు, బాలింతలు పౌష్టికాహారాన్ని తీసుకోవడం ద్వారా సమాజానికి ఆరోగ్యవంతమైన పౌరులను అందించవచ్చని పీహెచ్‌సీ వైద్యాధికారిణి శ్రీలక్ష్మి అన్నారు సోమవారం ఆరోగ్య కేంద్రంలో గర్భిణులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం పౌష్టికాహారంపై అవగాహన కల్పించారు. పీహెచ్‌ఎన్ శ్రీలత, ఏఎన్‌ఎంలు, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

ఉరవకొండ రూరల్: మండలంలోని రాకెట్ల పీహెచ్‌సీలో సోమవారం డాక్టర్ వెంకటేష్‌నాయక్ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి సురక్ష మాతృత్వ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. గర్భిణులకు ఆమిద్యాల గ్రామానికి చెందిన జిన్నా అబ్దుల్‌బాషా భోజన వసతి కల్పించారు. స్టాఫ్ నర్సులు సరస్వతి, సునీత, రాణి, ఫార్మాసిస్టు మంగమ్మ, ఎంఎల్‌హెచ్‌పీ భవాని పాల్గొన్నారు.

రేపటి నుంచి సోషల్ ఆడిట్

కూడేరు: 2022 ఏప్రిల్ నుంచి 2023 మార్చి 31 వరకూ మండల వ్యాప్తంగా ఉపాధి హామీ పథకం ద్వారా రూ.4 కోట్లు, పంచాయతీ రాజ్ శాఖ తరఫున రూ.2.5 కోట్లతో పనులు చేపట్టినట్లు సోషల్ ఆడిట్ రీసోర్స్ పర్సన్ వెంకటేశ్వర్ నాయక్ సోమవారం తెలిపారు. పనులను ఈ నెల 12 నుంచి 16వ తేదీ వరకూ క్షేత్ర సాయిలో పరిశీలిస్తామన్నారు. మొత్తం 15 మంది జిల్లా రీసోర్స్ పర్సన్స్ బృందాలుగా విడిపోయి ఆడిట్ చేస్తారన్నారు. ఫీల్డ్‌లో వెలుగు చూసే అంశాలను గ్రామ సభలు నిర్వహించి ప్రజలకు వివరిస్తామన్నారు. 17వ తేదీ తర్వాత సామాజిక తనిఖీ బహిరంగ సభ నిర్వహించి ఆడిట్ బృందం గుర్తించిన అంశాలను బహిర్గతం చేస్తామన్నారు.

జోడు లింగాల ఆలయానికి సిమెంట్ రోడ్డు



పనులు ప్రారంభిస్తున్న ఎంపీపీ నారాయణరెడ్డి

కూడేరు: స్థానిక సాయిబాబా ఆలయం నుంచి జోడు లింగాల సంగమేశ్వర ఆలయం వరకూ సిమెంట్ రోడ్డు నిర్మాణానికి సోమవారం ఎంపీపీ నారాయణ రెడ్డి భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. జోడు లింగాల ఆలయానికి మండల పరిషత్ నిధులు రూ.25 లక్షల వ్యయంతో సిమెంట్ రోడ్డు ఏర్పాటు చేయిస్తున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ రంగారెడ్డి, వైఎస్సార్‌సీపీ నేతలు సుబ్బయ్య, రామాంజనేయులు, మంజునాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సకాలంలో ట్రాన్స్‌ఫార్మర్ల మంజూరు



మాట్లాడుతున్న ఏడీఏ శ్రీనివాస్ నాయుడు

బొమ్మనహాళ్: దరఖాస్తు చేసుకున్న నెల రోజులకే ట్రాన్స్‌ఫార్మర్ మంజూరు చేస్తామని రాయదుర్గం ట్రాన్స్‌కో ఏడీఏ శ్రీనివాస్ నాయుడు తెలిపారు. సోమవారం బొమ్మనహాళ్‌కు వచ్చిన సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ రైతులు వ్యవసాయ మోటార్లకు అవసరమైన ట్రాన్స్‌ఫార్మర్ సకాలంలో ఇస్తామన్నారు. విద్యుత్ బకాయిలు వెంటనే చెల్లించాలని కోరారు. విద్యుత్ సిబ్బంది అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో ఏఈఈ లక్ష్మిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పవన్ కళ్యాణ్ క్షమాపణ చెప్పాలి



కళ్యాణదుర్గం: పవన్ కళ్యాణ్ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న వలంటీర్లు, వైఎస్సార్‌సీపీ నాయకులు



ఉరవకొండ: అంబేడ్కర్ విగ్రహం వద్ద ప్లకార్డులతో నిరసన తెలుపుతున్న వలంటీర్లు



బెళుగుప్ప: పవన్ కళ్యాణ్‌ను అరెస్టు చేయాలని నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహిస్తున్న వలంటీర్లు

- జనసేన అధినేత పవన్ దిష్టిబొమ్మ దహనం
- నిరసన తెలిపిన వలంటీర్లు

కళ్యాణదుర్గం: జనసేన అధినేత పవన్ కళ్యాణ్ క్షమాపణ చెప్పాలని వలంటీర్లు డిమాండ్ చేశారు. పవన్ కళ్యాణ్ వ్యాఖ్యలను నిరసిస్తూ సోమవారం వలంటీర్లు, వైఎస్సార్‌సీపీ నాయకులు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ దిష్టి బొమ్మను దహనం చేశారు. అనంతరం మున్సిపల్ వైస్ చైర్మెన్ జయం ఫణి, పట్టణ కన్వీనర్ గోపారం శ్రీనివాసులు, మాజీ కన్వీనర్ తిరుమల వెంకటేశులు, నాయకులు సుదీర్, జేసీఎస్ కన్వీనర్లు ఆంజినేయులు, అర్చన, వక్ఫ్ బోర్డు డైరెక్టర్ షేక్షావలి మాట్లాడారు. పవన్ మహిళా వలంటీర్లను కించపరిచేలా వ్యాఖ్యలు చేయడం సరైంది కాదన్నారు. ప్రజలకు సేవ చేస్తున్న వారిని ప్రశంసించాల్సింది పోయి నోటికొచ్చినట్లు మాట్లాడటం ఆయన విజ్ఞతకు వదిలేస్తున్నామన్నారు. రాష్ట్రంలో వలంటీర్ వ్యవస్థ దేశానికి ఆదర్శంగా నిలుస్తోందన్నారు. మహిళ అంటేనే గౌరవం ఇవ్వని పవన్ కళ్యాణ్‌కు వలంటీర్లే తగిన బుద్ధి చెబుతారన్నారు. కార్యక్రమంలో నాయకులు కిరీటి యాదవ్, ఉమేష్, దొణతిమ్మప్ప, వలంటీర్లు పాల్గొన్నారు.

ఉరవకొండ: పవన్ కళ్యాణ్ చేసిన అనుచిత వ్యాఖ్యలపై ఉరవకొండలో వలంటీర్లు సోమవారం ఆగ్రహం వ్యక్తం చేశారు. పట్టణంలోని టవర్ క్లాక్, అంబేడ్కర్ విగ్రహం వద్ద ప్లకార్డులతో నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ర్యాలీగా పోలీస్ స్టేషన్‌కు వెళ్లి వలంటర్లపై అనుచిత వ్యాఖ్యలు చేసిన పవన్ కళ్యాణ్‌పై కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని పోలీసులకు ఫిర్యాదు చేశారు కార్యక్రమంలో వలంటీర్లు, ఉప సర్పంచు వన్నప్ప, జేసీఎస్ కన్వీనర్ ఆసీఫ్, ఎంపీటీసీ వన్నూర్‌సాబ్, ఎంఎల్‌ఓ ఓబులేసు, ఆటో శీనా తదితరులు పాల్గొన్నారు.

బెళుగుప్ప: కరోనా విపత్తు సమయంలో బాధితులకు మేమున్నామని అభయమిస్తూ, నిత్యం సంక్షేమ పథకాలను అందిస్తూ దేశంలోనే ఆదర్శంగా నిలిచిన వలంటీర్ వ్యవస్థను కించపరిచేలా మాట్లాడిన పవన్ కళ్యాపై చర్యలు చేపట్టాలని వలంటీర్లు స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. సోమవారం మండల కేంద్రంలో వలంటీర్లు ర్యాలీ నిర్వహించిన అనంతరం పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి ఎస్‌ఐ రామకృష్ణయ్యకు వినతి పత్రం అందించారు.

రాయదుర్గంటౌన్: పట్టణంలో సోమవారం వార్డు వలంటీర్లు కదం తొక్కారు. పవన్‌కళ్యాణ్ వివాదస్పద వ్యాఖ్యలపై వలంటీర్లు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. పట్టణంలోని బళ్లారి రోడ్డు బొడ్డురాయి వద్ద నుంచి వినాయక సర్కిల్ వరకు వలంటీర్లు నిరసన ర్యాలీ చేసి అక్కడ పవన్ దిష్టిబొమ్మను దహనం చేశారు. పేదలకు నిస్వార్థంగా సేవ చేస్తున్న వలంటీర్ల వ్యవస్థపై నిరాధర ఆరోపణలు చేయడం పవన్ స్థాయికి తగదన్నారు.

కుందుర్పి: జగనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఓ పిచ్చోడి మాదిరి మతి భ్రమించి కారుకూతలు కూస్తున్నారని, నోరు అదుపులో ఉంచుకోకపోతే తగిన బుద్ధి చెప్పాల్సి ఉందని మండల సచివాలయ కన్వీనర్ ఈ.రాము, జెడ్పీటీసీ రాధాస్వామి హెచ్చరించారు. సోమవారం వారు కుందుర్పిలో విలేకర్లతో మాట్లాడారు. దేశంలో ఎక్కడా లేని విధంగా వలంటీర్లు రేయింబవళ్లు ప్రజాసేవ సేస్తుంటే పవన్ నోటికొచ్చినట్లు పిచ్చికూతలు కూస్తున్నారని మండిపడ్డారు. వలంటీర్లకు ఆయన బహిరంగ క్షమాపణ చెప్పాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నిజవళ్లి, మహంతపురం సర్పంచ్‌లు ప్రభాకర్, జగన్ నాయకులు కుందుర్పి బూత్ కన్వీనర్ నరేష్, రవి, రాయుడు, పీసీ కమిటీ చైర్మన్ మంజునాథ్ తదితరులు పాల్గొన్నారు.

పవన్ వ్యాఖ్యలు సరికావు



కాపు రామచంద్రారెడ్డి, ప్రభుత్వ విప్

రాయదుర్గం: ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధులుగా ఉంటూ సంక్షేమ పథకాలను పేదల ఇంటి గుమ్మం వద్దకే చేర్చుతూ దేశానికే ఆదర్శంగా నిలిచిన వలంటీర్ వ్యవస్థపై జనసేన అధినేత పవన్ కల్యాణ్ చేసిన అనుచిత వ్యాఖ్యలు సరికావని, ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. కరోనా లాంటి విపత్కర పరిస్థితుల్లోనూ ప్రాణాలు సైతం పణంగా పెట్టి సేవచేసిన ఘనత వలంటీర్లదని గుర్తుచేశారు. ఈ వ్యవస్థపై ప్రధాని కూడా ప్రశంసిస్తుంటే తుప్పు నాయుడు, పప్పు నాయుడు, దత్త పుత్రుడు విమర్శించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు.వలంటీర్లలో 60 శాతం మంది మహిళలే ఉన్నారనే విషయం గుర్తించుకోవాలన్నారు. చంద్రబాబు దొంగ హామీలెన్నిచ్చినా ప్రజలు నమ్మేస్థితిలో లేరని, 2024 ఎన్నికలే బాబుకు చివరివి కాబోతున్నాయన్నారు. టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు కాలవ శ్రీనివాసులు వీధి నాటకాలకు తెరలేపాడన్నారు. సెల్ఫీ నాటకాలకు తెరదించకపోతే ప్రజలే తిరగబడి సమాధానం చెప్పే రోజులు వస్తాయని హెచ్చరించారు.

నేడు 'గడప గడపకూ మన ప్రభుత్వం'

ఉరవకొండ రూరల్: మండలంలోని నెరమెట్ల గ్రామంలో మంగళవారం ఉదయం 9 గంటలకు మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించనున్నట్లు సర్పంచ్ యోగేందర్‌రెడ్డి సోమవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

తక్షణసాయం అందజేత

కూడేరు: మండలంలోని కొర్రకోడులో బోయ రామాంజనేయులు సోమవారం అనారోగ్యంతో మృతి చెందాడు. ఆ కుటుంబానికి వైఎస్సార్ బీమా వర్తించగా తక్షణ ఆర్థిక సాయం రూ.10వేలు నగదును సర్పంచ్ చంద్రశేఖర్, ఎంపీటీసీ సభ్యుడు శివలాల్‌రెడ్డి , పంచాయతీ కార్యదర్శి లక్ష్మీనారాయణరెడ్డి అందజేశారు. మిగిలిన రూ.90 వేలు త్వరలోనే నామినీ ఖాతాలో జమ అవుతుందన్నారు. కార్యక్రమంలో కూడేరు సొసైటీ అధ్యక్షుడు గంగాధర్ పాల్గొన్నారు.

జూదరుల అరెస్ట్

గుమ్మఘట్ట: మండలంలోని అడిగుప్ప గ్రామ సమీపంలో పేకాట స్థావరంపై దాడి చేసి ఏడుగురు జూదరులను సోమవారం అరెస్ట్ చేసినట్లు ఎస్‌ఐ సునీత తెలిపారు. వారి నుంచి రూ.19400 నగదును స్వాధీనం చేసుకుని, కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరిచామన్నారు.

రెండు దుకాణాల దగ్ధం

కంబదూరు: మండల కేంద్రంలోని పాత పోస్టాఫీసు సమీపంలో ఉన్న చికెన్, టైలర్ షాపులలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ జరిగి అగ్ని ప్రమాదం జరిగింది. సోమవారం తెల్లవారుజామున షాపుల్లో ఎవరూ లేని సమయంలో అగ్ని ప్రమాదం జరగడంతో చికెన్ సెంటర్‌లోని కోళ్లు, ఇతర పరికరాలు, టైలర్ షాపులోని వస్త్రాలు కాలి బూడిదైపోయాయి. దీంతో సుమారు రూ.2.50 లక్షల ఆస్తి నష్టం జరిగినట్లు బాధితులు నూర్ మహ్మద్, రుద్రప్ప వాపోయారు. సంఘటనా స్థలాన్ని ఎస్‌ఐ రాజేష్ పరిశీలించి కేసు నమోదు చేసుకున్నారు.

విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు



పాఠశాలకు జిరాక్స్ ప్రింటర్‌ను వితరణ చేస్తున్న పూర్వ విద్యార్థులు

కంబదూరు: మండలంలోని తిమ్మాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (సేవా మందిరం) పూర్వ విద్యార్థుల సేవా సంఘం ఆధ్వర్యంలో సోమవారం పూర్వ విద్యార్థుల సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతిభ కనబరిచిన మూడో తరగతి నుంచి పదో తరగతి విద్యార్థులకు రూ.58 వేల నగదు పురస్కారాలు, రూ.21 వేల విలువ చేసే జిరాక్స్ ప్రింటర్‌ను పాఠశాలకు అందజేశారు. అనంతరం పాఠశాలల వ్యవస్థాపకుల్లో ఒకరైన హనుమంతయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థుల సేవా సంఘం సభ్యులు గోవింద్ చౌదరి, సత్యనారాయణ, ఐ.సుధీర్, బాలకృష్ణ, వెంకటరమణ, వన్నూరప్ప, కేఎల్ ప్రసాద్, విరుపాక్షప్ప, గంగాధర్, కేసీ వెంకటేశులు, రామాంజినేయులు, చల్లా కిషోర్, గంగాధర్, హనుమంతయ్య తదితరులు పాల్గొన్నారు.

బీమా విడుదలతో సంబరాలు



భూసముద్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న అన్నదాతలు

గుమ్మఘట్ట: 2022 పంటల బీమాను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విడుదల చేయడంతో అన్నదాతలు సంబరాలు చేసుకుంటున్నారు. పత్తి, వేరుశనగ పంటలు సాగుచేసి నష్టపోయిన రైతుల ఖాతాల్లో నగదు జమకావడంతో.. వారి ఆనందానికి అవధులు లేకుండా పోతున్నాయి. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో వర్షాధారం కింద అన్నదాతలు సాగుచేసిన పంటలు అనావృష్టి వల్ల నష్టపోతే మరుసటి సంవత్సరం కూడా బీమా సొమ్ము వచ్చేది కాదు. 2018లో పంటలు నష్టపోతే పరిహారం కోసం రైతులు ఎదురుచూశారు. చంద్రబాబు పరిహారం అందించక పోగా నిర్లక్ష్యం వహించి పరిహాసం చేశారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సీఎం అయ్యాక ఆ పరిహారాన్ని జమ చేశారని రైతులు గుర్తు చేసుకుంటు ప్రసంశల జల్లు కురిపిస్తున్నారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వ హయాంలో ఏడాది తిరగకమునుపే పంట నష్టపోయిన రైతుల ఖాతాల్లో నగదు జమకావడంతో సంతోషం వ్యక్తం చేస్తు ముఖ్యమంత్రి చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్నారు.

నేడు పశు వైద్య శిబిరం

బెళుగుప్ప: మండలంలోని గంగవరం, అంకంపల్లిలో మంగళవారం ఉచిత మెగా పశు వైద్య శిబిరాన్ని నిర్వహించనున్నట్టు కళ్యాణదుర్గం పశు వైద్యశాఖ సహాయ సంచాలకుడు, బెళుగుప్ప పశు వైద్యాధికారి రమేష్ సోమవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. శిబిరంలో దీర్ఘవ్యాధిగ్రస్త పశువులు, గొడ్డు మోతు పశువులకు వైద్యం, చూలు పరీక్షలు, పిడుదులు, గోమారి నివారణ, లేగదూడలకు నట్టల నివారణ మందులు అందజేస్తామన్నారు. పశుపోషకులు మెగా వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

ముదిగల్లు, దొడగట్టలో రేపు

కళ్యాణదుర్గం రూరల్: మున్సిపాలిటి పరిధిలోని ముదిగల్లు, దొడగట్ట గ్రామాల్లో బుధవారం పశుసంవర్ధక శాఖ, శ్రీసత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో ఉచిత పశు మెగా పశువైద్యా శిబిరాలు ఏర్పాటు చేస్తున్నట్లు పశుసంవర్థక శాఖ ఏడీ శ్రీనివాసగుప్త తెలిపారు. ఈ మేరకు ఆయన సోమవారం ఓ ప్రకటన విడుదల చేశారు. అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. శిబిరానికి పశు వైద్యనిపుణులు టీవీ సుధాకర్, పున్నయ్య తదితరులు హాజరవుతారన్నారు.

ఆటోడ్రైవర్ ఇంట్లో చోరీ

ఉరవకొండ: పట్టణంలోని డ్రైవర్స్ కాలనీలో నివాసముండే ఆటో డ్రైవర్ చాంద్ బాషా ఇంట్లో సోమవారం చోరీ జరిగింది. దొంగలు ఇంటి తాళాలు పగల గొట్టి బీరువాలో ఉన్న ఒకటిన్నత తులం బంగారు ఆభరణాలు, రూ. 20 వేలు నగదు అపహరించారు. ఘటనపై బాధితుడు చాంద్‌బాషా పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

మాల్యంలో ..

కణేకల్లు: మండలంలోని మాల్యం ఎస్సీ కాలనీలో ఉరవకొండ ఆర్టీసీ డిపోలో మెకానిక్ విభాగంలో పనిచేస్తున్న మల్లేష్ ఇంట్లో ఆదివారం రాత్రి చోరి జరిగింది. మల్లేష్ ఇటీవల కొత్త ఇల్లు నిర్మించాడు. భార్య మాలశ్రీ ఆదివారం సాయంత్రం సొల్లాపురంలో ఉన్న పుట్టింటికి వెళ్లింది. డ్యూటీ ముగించుకొని ఇంటికొచ్చిన మల్లేష్ తల్లిదండ్రులు జయమ్మ, వన్నూరప్పను పలకరించి రాత్రి అత్తారింటికెళ్లాడు. తల్లిదండ్రులు, ఇద్దరు కూతుర్లు వెనకున్న పాత ఇంట్లో నిద్రపోయారు. అర్ధరాత్రి దుండగులు ఇంటితాళాలను పగులగొట్టి చోరీపాల్పడ్డారు. బీరువాలో ఉన్న ఆరు తులాల బంగారు ఆభరణాలు, ఐదు తులాల వెండి ఆభరణాలు, రూ.70వేల నగదును అపహరించారు. ఘటనపై బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

సాగు భూముల వేలంలో ఉద్రిక్తత



ఇరు గ్రామాల వారికి నచ్చచెబుతున్న పోలీసులు

కణేకల్లు: మండలంలోని గెనిగెర గ్రామంలో వివిధ దేవాలయ భూముల సాగుకు సంబంధించి నిర్వహించిన వేలంలో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. ఏన్నో ఏళ్ల నుండి ఆలయ భూములను వేలం ద్వారా గెనిగెర గ్రామస్తులు సాగు చేసుకొంటుండగా... ఈ సారి అంబాపురం గ్రామస్తులు తమకు కూడా సాగు చేసేందుకు భూములివ్వాలని వేలం పాటకు రావడంతో ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. గెనిగెర గ్రామంలోని ఈశ్వరస్వామి, మూగబసప్పస్వామి, పాండురంగస్వామి ఆలయాలకు భూములున్నాయి. పూజారుల జీవనోపాధి కోసం కేటాయించిన కొంత భూమి పోనూ మిగిలిన భూములను వేలం వేయడం ఆనవాయితీ. ఈశ్వరస్వామి ఆలయానికి చెందిన 13.40 ఎకరాలు, మూగబసప్పస్వామి ఆలయానికి చెందిన 12.30 ఎకరాలు, పాండురంగస్వామి ఆలయానికి చెందిన 8 ఎకరాల భూమి సాగుకిచ్చేందుకు మూడేళ్లకోసారి గ్రామ పెద్దలు వేలం వేస్తారు. గెనిగెర గ్రామంలోని ఆంజనేయస్వామి ఆలయ ఆవరణలో సోమవారం ఉదయం 10 గంటలకు నిర్వహించిన వేలానికి మజరా గ్రామమైన అంబాపురం గ్రామస్తులు కూడా వచ్చారు. పూర్వం నుంచి గ్రామస్తులే భూములను సాగు చేసుకుంటున్నారని, మీరు అడగటం అంత మంచిది కాదని గెనిగెర గ్రామస్తులు ముక్తకంఠంతో అభ్యంతరం వ్యక్తం చేయగా.... మా ఊరి ఇలవేల్పు మూగబసప్పస్వామి ఆలయ భూమి అయినా తమకివ్వాలని అంబాపురం గ్రామస్తులు పట్టుబట్టారు. రెండు గ్రామస్తుల మధ్య తీవ్ర వాగ్వావాదం చోటు చేసుకొంది. అంతలోనే బొమ్మనహాళ్ ఎస్‌ఐ శివ, కణేకల్లు హెడ్ కానిస్టేబుల్ రఘునాథరెడ్డి అక్కడికి చేరుకొని ఇరుగ్రామాల ప్రజలకు సర్దిచెప్పే ప్రయత్నం చేశారు. ఎంత నచ్చచెప్పినా విన్పించుకోనందున ఎస్‌ఐ వేలం పాటను వాయిదా వేశారు.

'గడప గడప'లో అపూర్వ ఆదరణ



సంక్షేమ పథకాల బుక్‌లెట్ అందిస్తున్న మాజీ ఎమ్మెల్యే విశ్వ



సీఎం వైఎస్ జగన్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న మహిళలు, మాజీ ఎమ్మెల్యే

ఉరవకొండ(విడపనకల్లు): విడపనకల్లు మండలం వేల్పుమడుగు గ్రామంలో సోమవారం నిర్వహించిన గడప గడపకూ మన ప్రభుత్వంలో ప్రజల నుంచి విశేష ఆదరణ, ఆప్యాయత లభించాయి. మాజీ ఎమ్మెల్యే, పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ వై.విశ్వేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఆయన ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాల బుక్‌లెట్ అందజేశారు. ఆయన మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాలుగేళ్ల పాలనలో వంద శాతం హామీలు నేరవేర్చారన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ కరణం పుష్పవతి, జెడ్పీటీసీ హనమంతు, పార్టీ మండల కన్వీనర్ బసన్న, నాయకులు కరణం భీమిరెడ్డి, మాజీ సర్పంచ్ రామచంద్రారెడ్డి, అయ్యప్పరెడ్డి, జె.శ్రీరాములు, పెద్దన్న, రామాంజినేయులు, కె.శ్రీరాములు, సుధాకర్, అశోక్, పార్టీ రాష్ట్ర ప్రచార కార్యదర్శి గోపాల్‌కృష్ణ, ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి సుంకన్న, విడపనకల్లు పీఏసీఎస్ చైర్మన్ శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

సీఎం జగన్ చిత్రపటానికి క్షీరాభిషేకం

వేల్పుమడుగు గ్రామంలో అమ్మ ఒడి లబ్ధిదారులు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి మాజీ ఎమ్మెల్యే ఆధ్వర్యంలో క్షీరాభిషేకం చేశారు. థ్యాంక్యూ సీఎం సార్ నినాదాలు చేశారు. మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ అమ్మ ఒడి లాంటి గొప్ప పథకం ద్వారా ఎంతో మంది పేద కుటుంబాలు పిల్లలకు బడులకు పంపిస్తూ విద్యావంతులుగా తీర్చిదిద్దుతున్నారన్నారు. ప్రభుత్వ బడులను కార్పొరేట్ స్థాయిలో తీర్చిదిద్దిన ఘతన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిదే అని తెలిపారు.

ఇంటర్‌లో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

శెట్టూరు: మండల కేంద్రంలోని కేజీబీవీ, ఏపీ మోడల్ పాఠశాలల్లో ఖాళీగా ఉన్న ఇంటర్ సీట్లకు విద్యార్థులు దరఖాస్తులు చేసుకోవాలని ఎంఈఓ శ్రీధర్ సూచించారు. కేజీబీవీలోని ఎంఈసీ గ్రూప్‌లో 18 సీట్లు ఖాళీగా ఉన్నాయన్నారు. మోడల్ స్కూల్‌లో ఎంపీసీ, బైపీసీ, సీఈసీ, ఎంఈసీ గ్రూప్‌లలో మొత్తం 116 సీట్లు ఖాళీగా ఉన్నాయన్నారు. 10 వతరగతిలో రెగ్యులర్, సప్లిమెంటరీలో పాస్ అయిన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలన్నారు. వివరాల కోసం 9440699404, 7032996414, 8919805887 నంబర్లలో సంప్రదించాలన్నారు.

ఉపాధ్యాయులకు సన్మానం

బెళుగుప్ప: మండలంలోని గంగవరం ప్రాథమిక పాఠశాలలో ఇటీవల బదిలీ అయిన ఉపాధ్యాయులకు సోమవారం ఘనంగా సన్మానించారు. హెచ్‌ఎం వెంకటేశులు, ఉపాధ్యాయులు బాబా ఫకృద్దీన్, క్రిష్టయ్య, కుళ్లాయప్పను సత్కరించారు. సర్పంచ్ రోజా, ఎంపీటీసీ ప్రసాద్, పంచాయతీ సెక్రటరీ జగదీష్, సీఆర్‌పీ ఎర్రిస్వామి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

'మరుగుదొడ్లు నిర్మించండి'

శెట్టూరు: మండల కేంద్రంలోని బస్టాండ్‌లో మరుగుదొడ్లు నిర్మించాలని ఎమ్మార్పీఎస్ నాయకులు కోరారు. సోమవారం గ్రీవెన్స్‌లో తహసీల్దార్ ఫణి కుమార్‌కు వినతి పత్రం సమర్పించారు. బస్టాండ్‌లో ప్రయాణికులు వేచిఉన్నప్పుడు మరుగుదొడ్లు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. అధికారులు స్పందించి బస్టాండ్ ప్రాంతంలో మరుగుదొడ్లు నిర్మాంచాలని వారు కోరారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు తిప్పేస్వామి, గౌరవ అధ్యక్షులు అనుంపల్లి మారెప్ప, కళ్యాణదుర్గం తాలుకా కన్వీనర్ రామన్న, యాటకల్లు రామమూర్తి, శివ తదితరులు పాల్గొన్నారు.

అల్లా మార్గంతోనే మోక్షం



ఆధ్యాత్మిక బోధనలు చేస్తున్న మౌలానాలు

రాయదుర్గంటౌన్: ప్రవక్త మార్గంలో నడిచి జీవితాన్ని సార్థకం చేసుకోవాలని ఇస్లాం ధార్మిక గురువులు బోధించారు. రాయదుర్గం డివిజన్ పరిధిలో పట్టణంలోని మక్కా మసీదులో తబ్లిగ్ జమాత్ ఆధ్వర్యంలో జరిగిన ఆధ్యాత్మిక సమ్మేళనం (మసీదుస్థాయి జోడ్)కు చివరి రోజు సోమవారం భారీ ఎత్తున ముస్లింలు తరలివచ్చారు. ఏడాదికోమారు జరిగే ఈ సదస్సుకు రాయదుర్గం, కళ్యాణదుర్గం, మొలకాల్మూరు, వైఎస్ హొసకోట, కంబదూరు ప్రాంతాల నుంచి ముస్లింలు హాజరై సామూహిక ప్రార్థనల్లో పాల్గొన్నారు. బెంగళూరు నుంచి హాజరైన మౌలానాలు సమీర్‌సాబ్, ముఫ్తి ముజాహిద్ సాబ్, ముఫ్తి ముక్తియార్ సాబ్, షబ్బీర్, అబుబక్కర్‌సాబ్, రఫీక్‌సాబ్, అజ్మల్‌సాబ్ హాజరై ఆధ్యాత్మిక బోధనలు చేశారు. రెండురోజులపాటు జరిగేజోడ్‌లో సోమవారం రాత్రి ఇషా నమాజ్ అనంతరం ప్రత్యేక దువాతో కార్యక్రమాన్ని ముగిసింది. సదస్సుకు జమాత్ సభ్యులు అబ్దుల్ ఖయ్యూం, జక్రియసాబ్, అబుబక్కర్, మసీదుకమిటీ ముతవలి ఖలీల్‌సాబ్, యూనస్‌సాబ్, మసీదు ఇమామ్ ముఫ్తీ నూర్‌మొహమ్మద్, యూత్ ఆర్గనైజింగ్ కమిటీ అధ్యక్షుడు రఫీక్, దాదు, మాస్టర్ దాదు, ఫారూక్, జుబేర్ తదితరులు పాల్గొన్నారు.

అనుమానాస్పద స్థితిలో వృద్ధుడి మృతి



మృతి చెందిన వృద్ధుడు

కళ్యాణదుర్గం: పట్టణంలో సోమవారం రాత్రి 60 ఏళ్లు పైబడిన గుర్తు తెలియని వృద్ధుడు అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. పట్టణం నడిబొడ్డున టీ సర్కిల్ సమీపంలోని పాతమార్కెట్ వద్ద ఈ ఘటన చోటు చేసుకుంది. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. ఎవరైనా కొట్టి చంపారా... లేక అనారోగ్యంతో చనిపోయాడా అన్న కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఈ విషయమై పట్టణ ఎస్‌ఐ నాగమధు ను వివరణ కోరగా.... మృతి చెందిన వ్యక్తి ఓ భిక్షగాడు అని తెలిపారు.

నేడు 'జగనన్న సురక్ష'

గుమ్మఘట్ట/బ్రహ్మసముద్రం/కూడేరు/వజ్రకరూరు: గుమ్మఘట్ట మండలంలోని మారెంపల్లిలో మంగళవారం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ నరసింహమూర్తి తెలిపారు. అర్హత వుండి ప్రభుత్వ పథకాలు అందకపోతే జగనన్న సురక్షా కార్యక్రమంలో దరఖాస్తులు చేసుకోవాలన్నారు. అర్హులకు 11 రకాలు సేవలను ఉచితంగా అందిస్తామన్నారు. అలాగే బ్రహ్మసముద్రం మండలంలోని తీటకల్లు గ్రామ సచివాలయంలో మంగళవారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ దాసానాయక్ , తహశీల్దార బాలకిషన్ తెలిపారు. కూడేరు సచివాలయంలో -2లో మంగళవారం నిర్వహించే జగనన్న సురక్ష కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపీడీఓ ముస్తఫా కమల్ బాషా కోరారు. అలాగే వజ్రకరూరు మండలంధిలోని చిన్నహోతురులో మంగళవారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించనున్నట్లు సర్పంచు సుంకులమ్మ, ఎంపీడీఓ విజయలలిత తెలిపారు.

ఆదర్శంగా నిలుస్తున్న ఒంటరి మహిళలు



ఒంటరి మహిళలతో ఆర్డీటీ సిబ్బంది

కంబదూరు: మండలంలోని పలువురు ఒంటరి మహిళలు ఆర్డీటీ చేయూతతో వివిధ వ్యాపారాలలో రాణిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు. మండలంలోని 26 మంది ఒంటరి మహిళలకు ఆర్డీటీ ఆవులు, ఎనుములు, పొట్టేళ్ల పెంపకానికి, చీరలు, తమలపాకు వ్యాపారాలు, చిల్లర దుకాణాల నిర్వాహణకు 35 శాతం సబ్సిడీతో ఒక్కొక్కరికి రూ.50 వేల చొప్పున రూ.10 లక్షల రుణాలను అందించింది.ఆర్డీటీ తోడ్పాటుతో ఒంటరి మహిళలు వ్యాపారాల్లో రాణిస్తూ ఆర్థికంగా అభివృద్ధి సాధిస్తుండడంతో వీరి కార్యక్రమాలను పరిశీలించడానికి సోమవారం మడకశిర, రొళ్ల, గుడిబండ ప్రాంతాలకు చెందిన ఒంటరి మహిళలు కంబదూరుకు వచ్చారు. కార్యక్రమంలో ఆర్డీటీ మడకశిర రీజనల్ డైరెక్టర్ మల్లికార్జున, కుందుర్పి ఏటీఎల్ నారాయణస్వామి, సీఓ భాగ్యనంద్‌స్వామి, ఎస్టీఎల్‌లు సూర్యనారాయణ, బాలయ్య పాల్గొన్నారు.